**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 21 ఫిబ్రవరి, 2019.

**10 టివిపై ఆంధ్రజ్యోతి అసత్య వార్తలకు ఖండన**

ప్రజల డబ్బుతో సిపిఐ(యం) ఉద్యమ వ్యాపారం చేస్తున్నదంటూ ఆంధ్రజ్యోతి పత్రికలో నిరాధార నిందాపూర్వక వార్తల్ని పదే పదే ప్రచురిస్తున్నది. జర్నలిస్టు కనీస నైతిక ప్రమాణాలను కూడా పాటించకుండా, పార్టీ నుండి ఎలాంటి వివరణ తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా పార్టీని అప్రతిష్ట పాల్జేయడానికి, ప్రజల్లో పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసి అనుమానాలు సృష్టించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని సిపియం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. 10 టివి ఆధారంగా ఇస్తున్న ఈ కథనాలన్నీ నిరాధారమైనవి.

పార్టీ పోలిట్‌బ్యూరోకు తెలియకుండా పార్టీ రాష్ట్ర నాయకత్వం అక్రమంగా వ్యాపారం చేస్తున్నదన్న వార్తలో ఎలాంటి నిజమూ లేదు. వరుసగా వస్తున్న నష్టాలను సమీక్షించాక పోలిట్‌బ్యూరో సలహాతో టివి ఛానల్‌ను అమ్మాలని నిర్ణయించాము. అమ్మకానికి ముందు అనుమతి తీసుకున్నాము. పోలిట్‌బ్యూరో సీరియస్ అయి రాష్ట్ర కమిటీని సంజాయిషీ కోరినట్లు వారికి తోచిన కొన్ని ప్రశ్నల్ని సంధించారు. పోలిట్‌బ్యూరో మా రాష్ట్ర కమిటీని ఎలాంటి సంజాయిషీ కానీ వివరణ కానీ కోరలేదు.

లాభాలు వస్తున్నా అమ్మారన్న వార్తల్లో నిజం లేదు. నష్టాలను భరించి షేర్‌హోల్డర్లకు సంబంధిత కంపెనీ డబ్బు తిరిగి చెల్లిస్తున్నది. నిజాలు ఇవి కాగా తిమ్మిని బమ్మిని చేసి అబద్ధాలతో ప్రజల్ని నమ్మించాలని ఆంధ్రజ్యోతి, మరి కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను ఖండిస్తున్నాము. సిపిఐ(యం) ఇక ముందు కూడా బాధ్యతాయుతంగా, ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని విన్నవిస్తున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి